# అపూర్వ సిల్వర్ జూబ్లీ



- ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు.
- గురువులకు ఘన సన్మానం

**కౌడిపల్లి, జూన్ 1 (సిరి న్యూస్) :** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశారు చదువులమ్మ చెట్టూ నీడలో.... ఆనాడు విద్యా నేర్చుకున్న విద్యార్థులు పాతికేళ్ల తర్వాత ఒక చోట కలుసుకున్నారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తుకు చేసుకున్నారు. నాడు విద్యార్థులు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో ఆదివారం 1999-2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువు చెప్పిన గురువులు మోహన్ రెడ్డి, టీఎన్ ప్రభాకర్, కే రాములు, పుండరీకంగౌడ్, నీరజ, పెంటయ్య లకు విద్యార్థులు ఘన స్వాగతం పలికి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే ఉపాధ్యాయులకు నిజమైన గురుదక్షిణ అని తెలిపారు. ఆనాడు క్రమశిక్షణతో విద్య నేర్చుకున్న ప్రతి ఒక్కరు నేడు వివిధ రంగాలలో రాణిస్తూ జీవితంలో ఉన్నతంగా స్థిరపడ్డారని ఇది సంతోషదాయకమన్నారు. తోటి స్నేహితులకు వీలైనంత సేవ చేయాలని, సహాయ సహకారాలు అందించుకోవాలని తెలిపారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. తమ పిల్లల్ని సైతం ఉన్నత చదువులు చదివించాలని, చదువుతూనే సమాజంలో గౌరవం, గుర్తింపు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వహించి గురువులను సన్మానించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం కలుసుకొని ఒకరికి ఒకరు స్నేహంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రం కృష్ణ గౌడ్, సంతోష్ కుమార్, మల్లేష్, పోచాగౌడ్, బిక్షపతి, రమేష్, ప్రవీణ్ కుమార్, శరత్, సౌమ్య, బిక్షపతి, శంకర్ గౌడ్,అనిల్ గౌడ్,శ్రీకాంత్,రామ్ లక్ష్మణ్, మంజుల, సంతోష, స్వప్న, రుబీన, మాధవి, సరిత,నీరజ,విట్టల్, అశోక్ కుమార్ రాజు, లక్ష్మణ్, రాజు,అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మ్యూజికల్ చైర్, ఇతర క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

## వారంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం, జూన్ 2 (సిరి న్యూస్) :** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగి 2024-25 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు కల్పించుటకై, వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2 లక్షల 95 వేల 703 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 70 వేల 815 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 573 కోట్ల 60 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. వానాకాలం 2024 వరి ధాన్యం కొనుగోల్లలో సుమారుగా 12872 మంది రైతుల నుండి 53659 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు చేసి క్వింటాలుకు 500 బోనస్ చొప్పున మొత్తం 26.83 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని వివరించారు. ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికావస్తుందని రైతులు ఎవరు ఆధర్య పడవద్దు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి




- శాలిపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ట్రోఫీ గెలిచిన జి ఆర్ వారియర్స్
- విజేతలకు ట్రోఫీని అందజేసి అభినందించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

**చిన్నశంకరంపేట, జూన్ 1 (సిరి న్యూస్) :** చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేట గ్రామంలో గత వారం క్రితం ప్రారంభమైన క్రికెట్ టోర్నీలో భాగంగా శాలిపేట ప్రీమియం లీగ్ మ్యాచ్ లో ఆదివారం జరిగిన ఫైనల్ లో జీఆర్ వారియర్స్ విక్టరీ వైపర్స్ జట్లు తలపడ్డాయి ఇందులో జి ఆర్ వారియర్స్ టీం విజేతగా నిలిచింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి చేతులమీదుగా విన్నర్ గా నిలిచిన జి ఆర్ వారియర్స్ తరపున కెప్టెన్ రవి జట్టుకు 25 వేల రూపాయల నగదు బహుమతి ట్రోఫీ, రన్నర్ గా నిలిచిన విక్టరీ వైపర్స్ జట్టు తరపున కెప్టెన్ శశికాంత్ కు 15 వేల రూపాయల నగదు బహుమతిని ట్రోఫీని ప్రదానం చేసి ఇరు జట్లకు చెందిన వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం క్రీడా వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని దేహ దారుఢ్యంతోపాటు నూతన స్నేహ సంబంధాలకు వారధి గా నిలుస్తాయన్నారు.. క్రీడలో గెలుపు ఓటములు సహజమన్నారు జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలకు సంసిద్ధం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరీ రాజు స్థానిక తాజ మాజీ సర్పంచ్ సాయం పోచయ్య, వైస్ ఎంపీపీ సత్యం గౌడ్ ఎం పి టి సి ప్రసాద్ గౌడ్ తాజా మాజీ సర్పంచులు పూలపల్లి యాదగిరి యాదవ్ శ్రీనివాసరెడ్డి పడాల్ శ్రీనివాస్ బందెల ప్రభాకర్ నాయకులు గొండ స్వామి యాదవ్ ఇమ్మడి నరేష్, అత్తెల్లి నాగరాజు, బైండ్ల రాజ్ కుమార్, పోతరాజు రాజు, గోపాల్ నాయక్, స్వామి, ఆర్గనైజర్స్ వెంకట్ నాగరాజ్ తిరుపతి రవిగౌడ్ శ్యామ్ వేణు పాల్గొన్నారు.

## అమ్మ చల్లంగా దీవించమ్మా

- రేణుక పరమేశ్వరి ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన సంఘ సేవకులు.!
- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**శివంపేట్, జూన్ 1 ( సిరి న్యూస్) :** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా నర్సాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక పరమేశ్వరి దేవత ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా శివంపేట మండల తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా హాజరైనారు. వీరిని శ్రీ రేణుక పరమేశ్వరి దేవాలయ నిర్మాణ దాత, మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ పబ్బా మహేష్ గుప్తను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ... శ్రీ రేణుక పరమేశ్వరి అమ్మవారి దయ వల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. ఈకార్యక్రమంలో శివంపేట గ్రామమాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రాములు గౌడ్, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.